క్లుప్తంగా

ఉత్తమ పంచాయతీగా శ్రీనివాస్‌నగర్ ఎంపిక



అవార్డు అందుకుంటున్న సర్పంచ్ వెంకటరమణచౌదరి

మిర్యాలగూడ: స్వచ్ఛ సర్వేక్షణ్– 2023లో భాగంగా జిల్లా స్థాయిలో మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస్‌నగర్ ఉత్తమ గ్రామపంచాయతీగా ఎంపికైంది. ఈ మేరకు బుధవారం నల్లగొండ జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్రకుమార్, చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్‌రెడ్డి, కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్, జెడ్పీ చైర్మన్ నరేందర్‌రెడ్డి చేతుల మీదుగా సర్పంచ్ భోగవెల్లి వెంకటరమణచౌదరి, పంచాయతీ కార్యదర్శి అనిత, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మిలు అవార్డు అందుకున్నారు.

ఉత్తమ పంచాయతీగా అడవిదేవులపల్లి



అవార్డు అందుకుంటున్న సర్పంచ్ మర్రెడ్డి

అడవిదేవులపల్లి : స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ కార్యక్రమంలో భాగంగా అడవిదేవులపల్లి గ్రామ పంచాయతీకి జిల్లా ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు కలెక్టర్ కర్ణన్, జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి చేతుల మీదుగా బుధవారం అడవిదేవులపల్లి సర్పంచ్ కొత్త మర్రెడ్డి అందుకున్నారు. కార్యక్రమంలో నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, ఎంపీపీ బాలాజీ నాయక్, జెడ్పీటీసీ కుర్ర సేవ్యానాయక్, గ్రామ ఉప సర్పంచ్ కేశబోయిన కొండలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి వెంకటేశ్వర్లు, గుండా సీతారామయ్య, పంచాయతీ కార్యదర్శి కత్తి వాసుదేవారెడ్డి, ఎంపీడీఓ షరీఫ్, ఎంపీఓ లలిత, సుబ్బారెడ్డి, ఉన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



పోషకాహారం ఆవశ్యకతను వివరిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రజిని

మాడుగులపల్లి: పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడంతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రజిని అన్నారు. పోషణమాసం కార్యక్రమంలో భాగంగా మండలంలోని చిరుమర్తి అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, మహిళలకు పోషకాహారం ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. నిత్యం ఆహారంలో చిరుధాన్యాలను ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి, ఉప సర్పంచ్ మొదుగు రాంరెడ్డి పాల్గొన్నారు.

కోనోకార్పస్ చెట్లను తొలగించాలని వినతి



వినతిపత్రం ఇస్తున్న కౌన్సిలర్ అనిత

మిర్యాలగూడ టౌన్ : పట్టణ ప్రగతి, హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన కోనోకార్పస్ చెట్లను తొలగించాలని కోరుతూ బుధవారం 48వ వార్డు కౌన్సిలర్ పందిరి అనిత మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ చెట్ల వలన వయసు పైబడిన వారికి శ్వాసకోశ వ్యాధులు వస్తున్నాయని తెలిపారు.

ఈటలకు ఘన స్వాగతం



వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే ఈటల

డిండి: నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో బుధవారం జరిగిన బీజేపీ కార్యకర్తల సమావేశానికి హైదరాబాద్ నుంచి వెళ్తున్న ఆ పార్టీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు డిండి మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు శాలువ కప్పి సన్మానించారు. డిండి పట్టణానికి చెందిన పలువురిని పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆయన ఆహ్వానించారు. అనంతరం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కేతావత్ లాలూనాయక్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు ఏటి.కృష్ణ, ఎంపీటీసీ రాధిక, జైపాల్, రమేష్, వెంకటయ్య, సైదా, అంజి, రాఘవ, సాయి గౌడ్, అమృత్ తదితరులున్నారు.

స్కూల్ గేమ్స్ ప్రారంభం

నిడమనూరు: మండల కేంద్రంలోని కేజీబీవీ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న మండల స్థాయి స్కూల్ గేమ్స్‌ను బుధవారం ఎస్ఐ గోపాల్ రావు ప్రారంభించారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్‌ఓ పద్మారాణి, పీఈటీలు మనోహరి, సత్యనారాయణ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు అండగా ఉంటాం

- అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగులగొట్టడం సరికాదు
- నేతలు జూలకంటి రంగారెడ్డి, పల్లా దేవేందర్‌రెడ్డి, శంకర్‌నాయక్





మిర్యాలగూడలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, పల్లా దేవేందర్‌రెడ్డి

మిర్యాలగూడ టౌన్ : న్యాయమైన డిమాండ్ల సాధనకు ఉద్యమిస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులకు అండగా ఉంటామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ అన్నారు. పౌష్టికాహార పంపిణీ బాధ్యతను మెప్మా ఆర్పీలకు అప్పగించేందుకు అధికారులు అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగులగొట్టడం సరికాదని అన్నారు. బుధవారం మిర్యాలగూడ ఆర్డీఓ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెకు వారు మద్దతు తెలిపి మాట్లాడారు. అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మనెంటు చేయాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, అంగన్‌వాడీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రతను కల్పించాలన్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీలు, సంఘాలు, కౌన్సిలర్లు తిరుపతి రాంమ్మూర్తి, నాగమణి, బంటు వెంకటేశ్వర్లు, సయిద్, లింగానాయక్, జిల్లా యాదయ్య, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, గంధం రామకృష్ణ, నాగమ్మ, పందిరి అనిత ఉన్నారు.

అంగన్‌వాడీలను క్రమబద్ధీకరించాలి

దేవరకొండ : అంగన్‌వాడీలను క్రమబద్ధీకరించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ చేపట్టిన సమ్మెకు బుధవారం వారు మద్దతు తెలిపి మాట్లాడారు. అనంతరం అంగన్‌వాడీలు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు పల్లా దేవేందర్‌రెడ్డి, రామస్వామి, నల్లా వెంకటయ్య, లింగయ్య, జూలూరి వెంకట్రాములు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

కొండమల్లేపల్లి : అంగన్‌వాడీల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. స్థానికంగా అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెకు బుధవారం ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ఈనెల 20న నిర్వహించతలపెట్టిన కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్లా వెంకటయ్య, బిజిలి లింగయ్య, ఎండి. రహీం, పరిపూర్ణ, శోభ పాల్గొన్నారు.

ఆటంకాలు సృష్టించడం సరికాదు



ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

హాలియా : అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు తమ సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా సమ్మె చేపడితే అధికారులు సమ్మెను విచ్ఛిన్నం చేయడం సరికాదని సీఐటీయూటీ జిల్లా ఉపాధ్యక్షుడు సైదులు అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ ఉద్యోగులు చేపట్టిన సమ్మె బుధవారం నాటికి మూడవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన సమ్మెకు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు తమ మద్దతు తెలిపి పట్టణంలో నిర్వహించి ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు అంబటి మణెమ్మ, సుగుణమ్మ, ప్రసన్నలక్ష్మి, పార్విన్, శారద, అచ్చమ్మ, రజిత, ఎల్లమ్మ, వెంకటమ్మ, విజయ ఉన్నారు.

ఆర్పీలకు 'అంగన్‌వాడీ'ల బాధ్యత సరికాదు



మిర్యాలగూడలో అధికారులను అడ్డుకుంటున్న బీజేవైఎం కార్యకర్తలు

మిర్యాలగూడ టౌన్ : అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ బాధ్యత మెప్మా ఆర్పీలకు అప్పగించడం సరికాదని బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి చిలుకూరి శ్యాం, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చిల్లంచర్ల అభి అన్నారు. బుధవారం ఐసీడీఎస్, మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో హనుమాన్‌పేటలోని అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు అధికారులు పగులగొట్టకుండా బీజేవైఎం కార్యకర్తలు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు మూడు రోజులుగా సమ్మె చేస్తుంటే పట్టించుకోకపోవడం దారుణమన్నారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చడంలో సీఎం కేసీఆర్ చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అధికారులను అడ్డుకున్న వారిలో బీజేపీ కార్యకర్తలు పెదమామ్ భరత్, జొన్నలగడ్డ కార్తీక్, గోపి, గోవర్ధన్, సత్యనారాయణ, కుమారీ, జయమ్మ ఉన్నారు.

ఆర్పీలకు బాధ్యతలు అప్పగింత

మున్సిపాలిటీ, గ్రామాల్లో కార్యదర్శులు, సర్పంచుల సహకారంతో మూసివేసిన అంగన్‌వాడీ కేంద్రాలను వీడియో చిత్రీకరిస్తూ తాళాలు తొలగించి మెప్మా సిబ్బందికి పౌష్టికాహారం పంపిణీ బాధ్యతలను అప్పగించారు. కార్యక్రమాల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మాధవి, వార్డు ఆఫీసర్లు సురేష్, సరిత, ఆర్పీలు నాగలక్ష్మి, రజనీ ఉన్నారు.

తెరుచుకున్న అంగన్‌వాడీ కేంద్రాలు

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను బుధవారం కలెక్టర్ ఆదేశాలతో అధికారుల సమక్షంలో తాళాలు పగలగొట్టి తెరిచినట్లు ఏసీడీపీఓ సరళ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తిప్పర్తి రాధ తెలిపారు. బాలింతలు, గర్భిణుకు, చిన్నారులకు పోషకాహారం అందించాల్సిన ఉద్దేశంతో కలెక్టర్ ఉత్తర్వుల మేరకు కేంద్రాలను తెరిచినట్లు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పల్‌రెడ్డి ఫౌండేషన్ కృషి చేస్తుందని ఆ ఫౌండేషన్ చైర్మన్ పల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, కొంపల్లి ప్రాథమికోన్నత పాఠశాల, శిల్గాపురం, రాజవరం ప్రాథమిక పాఠశాలల్లోని నాలుగో తరగతి విద్యార్థులకు గురుకుల స్టడీ మెటీరియల్ పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కట్టెబోయిన సైదయ్య, కొంగరి సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, అరుణ, శివప్రసాద్, విమల, సైదులు, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

చరిత్రను వక్రీకరిస్తే ప్రజలు క్షమించరు



నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

చింతపల్లి : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను మతోన్మాదులు వక్రీకరిస్తే ప్రజలు క్షమించరని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా సెప్టెంబర్ 11 నుంచి 17వ తేదీ వరకు సీపీఐ జెండా ఆవిష్కరణలు, ప్రచార జాతలు, అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మండలంలోని గడియగౌరారం గ్రామంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని నారాయణరావు స్మారక స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు రమావత్ అంజయ్య నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, వెంకటరమణ, పోలె వెంకటయ్య, కనకాచారి, విజయేందర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



పశువైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న వెంకటేశ్వర్లు

పెద్దవూర: మారుమూల గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ఉచిత పశు వైద్యశిబిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలోని వెల్మగూడెం గ్రామంలో హాలియా మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పశుగణాభివృద్ధి సంస్థ ద్వారా కృత్రిమ గర్భధారణ చేయించినట్‌లైతే మేలు జాతి దూడలు పుట్టి మంచి జాతి అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. గ్రామంలో ఆవులు, గేదెలు, మేకలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో జిల్లా డీఎల్‌డీపీఈఓ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ రావుల శ్రీను, మార్కెట్ వైస్ చైర్మన్ ఆడెపు రామలింగయ్య, పశువైద్యాధికారి డాక్టర్ పిట్టల చంద్రబాబు, బాలరాజు యాదవ్, డైరెక్టర్లు సురభి రాంబాబు, పాదిళ్ల శ్రీనివాస్, పోశం శ్రీనివాస్, కార్యదర్శి గవెంకట్‌రెడ్డి, ఈగల నర్సింహా, అబ్దుల్ ఖలీల్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ



సామాజిక తనిఖీలో పాల్గొన్న అధికారులు

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండలంలో 2020వ సంవత్సరం నుంచి 2023 వరకు జరిగిన ఉపాధి హామీ పథకంలో భాగంగా జరిగిన పనులకు బుధవారం కొండమల్లేపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ప్రిసైడింగ్ ఆఫీసర్ జి.శైలజ ఆధ్వర్యంలో 2వ విడత సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని 26 గ్రామపంచాయతీల్లో నిర్వహించిన ఉపాధి హామీ పనులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆఫీసర్ జి.శైలజ మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో కొనసాగించే వివిధ ప్రభుత్వ పనులకు సంబంధించి వివరాలను నోటీసు బోర్డులో పొందుపర్చాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఉపాధి రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ తనిఖీల్లో జిల్లా విజిలెన్స్ అధికారి వేణుగోపాలరావు, ఎంపీడీఓ బాలరాజురెడ్డి, అంబుడ్స్‌మెన్ ఎండి.గౌరి, సీనియర్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ ఫసియొద్దీన్, ఏపీడీ రవీందర్, రిసోర్స్‌పర్సన్ రమేశ్, ఏపీఓ రామచంద్రనాయక్ పాల్గొన్నారు.

కొంపల్లి శ్రీనివాస్‌కు నాయకుల పరామర్శ

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : బీజేపీ రాష్ట్ర నాయకులు, ఎన్ఆర్ఐ కొంపల్లి శ్రీనివాస్ యాదవ్ తండ్రి బొరిగొర్ల రామసైదులు మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్, బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి బుధవారం కొంపల్లిలోని వారి నివాసానికి వెళ్లి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో నాయకులు మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, కట్టెబోయిన గురువయ్య, రాజారమేష్ యాదవ్, రవి నాయక్, యడవల్లి దిలీప్‌రెడ్డి తదితరులున్నారు.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

పెరటి తోటల పెంపకంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్

అడవిదేవులపల్లి : పోషణ మాసోత్సవంలో భాగంగా బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిరు ధాన్యాలు, పెరటి తోటల పెంపకంపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి అవగాహన కల్పించారు. చిరుధాన్యాల ఆహారం తీసుకోవడం వలన మానవశరీరానికి తోడ్పడే శక్తి ఖనిజాలు విటమిన్స్, ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయని అన్నారు. అదే విధంగా ఆకు కూరలు, కూరగాయలు ఇంటి అవరణలో పెరటి తోటలను వేయాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు నారాయణమ్మ, శోభ, రమాదేవి, మణెమ్మ, రేణుకలతో పాటు ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు తదితరులున్నారు.

సీఎంఆర్ చెక్కుల పంపిణీ

మిర్యాలగూడ: ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయ నిధి వరం లాంటిదని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం అవంతీపురం గ్రామానికి చెందిన లక్ష్మమ్మ, ఊట్లపల్లి గ్రామానికి చెందిన వెంకన్న కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. విషయాన్ని స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే భాస్కర్‌రావు వారి చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి కింద లక్ష్మమ్మకు రూ.2లక్షలు, వెంకన్నకు రూ.2.50లక్షలు మంజూరు చేయించి చెక్కులను బుధవారం అందచేశారు. ఈ సందర్భంగా బాధితులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

అదనపు కట్నం కేసులో పలువురికి జైలు శిక్ష

మిర్యాలగూడ టౌన్: అదనపు కట్నం కేసులో పలువురు నిందితులకు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ బుధవారం మిర్యాలగూడ మొదటి అదనపు న్యాయమూర్తి బీఎస్ఎన్ సుమబాల తీర్పు వెల్లడించారు. వివరాలు.. తనను అదనపు కట్నం కోసం వేధిస్తున్నారంటూ మిర్యాలగూడ పట్టణానికి చెందిన బెల్లంకొండ నవనీత 2017లో తన భర్త బెల్లంకొండ కిరణ్‌కుమార్, మామ వీరరాఘవులు, అత్త కనకదుర్గ, మరిది వెంకటకృష్ణకుమార్, ఆడపడుచు ప్రమీలదేవిపై మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ రామాంజనేయులు కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసు బుధవారం తుది విచారణకు రాగా.. నవనీత భర్త కిరణ్‌కుమార్‌కు గృహహింస కేసు కింద 7 నెలలు జైలు, రూ.3వేలు జరిమానాతో పాటు వరకట్నం వేధింపు కేసు కింద మరో 5 నెలలు జైలు, రూ.1000 జరిమానా విధించారు. అదే విధంగా నవనీత మామ వీరరాఘవులుకు రూ.5వేలు జరిమానా, అత్త కనకదుర్గకు రెండు నెలలు జైలు, రూ.2000 జరిమానా, మరిది వెంకటకృష్ణకుమార్‌కు ఆరు నెలలు జైలు, రూ.4వేలు జరిమానా, ఆడపడుచు ప్రమీలదేవికి రెండు నెలలు జైలు, రూ.4వేల జరిమానా విధిస్తూ మిర్యాలగూ మొదటి అదనపు న్యాయమూర్తి బీఎస్ఎన్ సుమబాల తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ తరఫున ఏపీపీ సుధాకర్ వాదించగా ప్రాసిక్యూషన్‌కు కోర్టు పీసీ పెద్దిరాజు సహకరించారు.

ఎన్నికల విధులు సజావుగా నిర్వహించాలి

- మిర్యాలగూడ ఆర్డీఓ చెన్నయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ చెన్నయ్య

మిర్యాలగూడ : ఎన్నికల విధులను సజావుగా నిర్వహించాలని ఆర్డీఓ చెన్నయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని నూతనంగా నియమించిన 36మంది సెక్టార్ ఆఫీసర్లకు నియమించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సెక్టార్ ఆఫీసర్లు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో గతంలో ఎన్నికలు జరిగిన తీరును, పోలింగ్ పర్సంటేజ్ తదితర వివరాలు సేకరించాలన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో తీవ్రమైన నేరాలు జరిగాయా, ఎన్నికల ప్రక్రియకు ఎవరైనా విఘాతం కలిగించారా అనే వివరాలను సేకరించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఉన్న గ్రామాల్లో అక్రమ ఆయుధాల కేసులు ఏమైనా నమోదు అయ్యాయా, ఓటు వేయకుండా అడ్డుకున్న సంఘటనలు ఏమైనా ఉంటే ఆ వివరాలను సేకరించి అందించాలన్నారు. తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలని సూచించారు. సమావేశంలో ఆర్డీఓ కార్యాలయ డీఏఓ రాధ ఉన్నారు.

అక్రమాలకు పాల్పడితే చర్యలు

వేములపల్లి: యూరియా విక్రయాల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆర్డీఓ చెన్నయ్య హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కేంద్రంలో యూరియా పంపిణీని ఆయన పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుత వానాకాలం సీజన్‌లో రైతులకు అవసరమైన యూరియా అందిస్తామని తెలిపారు.యూరియా కృత్రిమ కొరత సృష్టించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీనివాస్‌శర్మ, ఆర్ఐ మహేందర్ రెడ్డి, సీఈఓ రవీందర్‌రావు, పీఏసీఎస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

సమాజ సేవలోనే నిజమైన ఆనందం

- బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి



ఆర్థికసాయం అందజేస్తున్న పాండురంగారెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : సమాజ సేవలోనే నిజమైన ఆనందం ఉందని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్‌బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన షేక్ దస్తగిరి, కొప్పెర పిచ్చమ్మ, మచ్చా శైలజకు ఒకొక్కరికి రూ.10వేల చొప్పున బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలనే సదుద్దేశంతో కొన్ని నెలలుగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలోని 190 గ్రామాలకు తన ఫౌండేషన్ ద్వారా వివిధ రకాల సేవా కార్యక్రమాలు చేపట్టి ఆదుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచులు శాగం శ్రవణ్‌కుమార్‌రెడ్డి, కాంసాని శ్రీనివాస్‌రెడ్డి, పమ్మి జనార్ధన్‌రెడ్డి, నాయకులు అంకతి వెంకటరమణ, కోట్ల సైదులు, ప్రదీప్‌రెడ్డి, ప్రసాద్, శ్రీకాంత్‌రెడ్డి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పెద్దవూర: మండలంలోని పెద్దగూడెం గ్రామానికి చెందిన పోశం కృష్ణారెడ్డి బుధవారం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పెద్దగూడెం గ్రామం వెళ్లి కృష్ణారెడ్డి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచ్ కూన్‌రెడ్డి మల్లారెడ్డి, మట్టపల్లి ప్రదీప్‌రెడ్డి, బుర్రి రాంరెడ్డి, శరత్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, కరీం పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

- దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్



ఖబ్రస్తాన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

దేవరకొండ : మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పేర్కొన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలో రూ.14.22లక్షలతో చేపట్టిన ఖబ్రస్తాన్ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. కుల, మతాల ఐక్యతను పెంచిన ఘనత ముమ్మాటికీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, వైస్ చైర్మన్ రాహత్‌అలీ, కమిషనర్ వెంకటయ్య, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, ముఫ్తి జావెద్ హుస్సేన్, మహమ్మద్ రయీస్, పొన్నెబోయిన సైదులు, జయప్రకాశ్, అశోక్, తౌఫిక్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలకే సంక్షేమ పథకాలు



మాట్లాడుతున్న పాదూరి శశిధర్‌రెడ్డి

వేములపల్లి : పేదలకు కాకుండా బీఆర్ఎస్ కార్యకర్తలకే సంక్షేమ పథకాలు అందుతున్నాయని సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు, బీసీలకు ఆర్థిక సహాయం, గృహలక్ష్మి వంటి పథకాలు కేవలం అధికార పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలకే అందుతున్నాయన్నారు. సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కార్యక్రమంలో రొండి శ్రీనివాస్, పాల్వాయి రాంరెడ్డి, ప్రణీత్‌రెడ్డి, వెంకన్న, శ్రీను, భిక్షం, సైదులు, ఏసుబాబు, లక్ష్మయ్య, మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

సాయుధ రైతాంగ పోరాటం స్ఫూర్తిదాయకం



నివాళులర్పిస్తున్న నాయకులు

చందంపేట : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఉద్యమాలకు స్ఫూర్తిదాయకమని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చిత్రియాల గ్రామంలో మాజీ సర్పంచ్ కాకునూరి వెంకులు స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలోగిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి రమావత్ అంజయ్యనాయక్, మండల కార్యదర్శి ఉప్పునూతల వెంకటయ్య, వెంగలయ్య, శేఖర్‌రెడ్డి, కాకునూరి కొండల్, మహేశ్, సిహెచ్. వెంకటయ్య, సర్పంచ్ రంగయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

హాలియా : వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ సాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మడుపు శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో బుధవారం హాలియాలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. కార్యక్రమంలో గార్లపాటి ప్రసాద్ మాదిగ ఊర ఉపేందర్, సూరయ్య, చందునాయక్, అంజయ్య మాదిగ, కాశయ్య మాదిగ, శ్రీనివాస్ ఉన్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి

చింతపల్లి : ఏఐఎస్ఎఫ్ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం డివిజన్ కోశాధికారి వట్టెపు శివకుమార్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో జాతీయ మహాసభ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో వట్టికోటి శ్రీకాంత్, గౌతమ్ పాల్గొన్నారు.

ఉపకార వేతనాలు విడుదల చేయాలి

దేవరకొండ : పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు వంగూరి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో కలమూరి పరుశురాం పాల్గొన్నారు.

16న మెగా జాబ్‌మేళా

తిరుమలగిరి(నాగార్జునసాగర్): నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ ఆధ్వర్యంలో టాస్క్ ఆధ్వర్యంలో ఈ నెల 16న హాలియాలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాదం సంపత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలో జాబ్‌మేళా పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు బాణావత్ బాబురావు నాయక్, పిడిగం నాగయ్య, పోతుగంటి తిరుమల్, రాహుల్ పాల్గొన్నారు.

మట్టి గణపతులనే పూజించాలి

హాలియా: గణేష్ నవరాత్రి ఉత్సవాలకు మట్టి గణపతులనే పూజించాలని మున్సిపల్ కమిషనర్ కందిమళ్ల వీరారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో మట్టి గణపతి ప్రతిమలను ప్రజలకు పంపిణీ చేసి మాట్లాడారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

త్రిపురారం : విద్యార్థులు పాఠశాల స్థాయిలో చదువులతో పాటు క్రీడాల్లోనూ రాణించాలని నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలను ప్రాంభించి మాట్లాడారు. కార్యక్రమంలో త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, హెచ్ఎం వెంకటేశ్వర్లు, లావూరి వెంకన్న, కందిమళ్ల దామోదర్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడిపై సర్పంచ్ దాడి

చందంపేట: మండలంలోని గువ్వలగుట్ట గ్రామంలో వ్యవసాయ పొలాలకు వెళ్లడానికి ఏర్పాటు చేసిన దారికి అడ్డంగా రాళ్లు వేశారని అదే గ్రామానికి చెందిన రమావత్ ధన్‌గర్‌పై గ్రామ సర్పంచ్ మూడావత్ శ్రీను బుధవారం కర్రతో దాడి చేశాడు. గతంలో కూడా సర్పంచ్ ఇలాగే ప్రవర్తించాడని, అతడిపై చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ధన్‌గర్ కుమారుడు రఘు తెలిపాడు.